**రిపోర్టర్లు కావలెను**

ప్రకాశం జిల్లాలో 'జాతీయ వార్త' తెలుగు దినపత్రికలో పనిచేసేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు సంప్రదించగలరు

**9908862557**



జాతీయ **వార్త**

తెలుగు దిన పత్రిక

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com













# పర్యావరణాన్ని.. పరిరక్షిద్దాం

* ఆరోగ్యాన్ని రక్షించుకుందాం
* కాలుష్యాన్ని నివారిద్దాం
* కాలుష్యం లేని సమాజ నిర్మాణమే లక్ష్యం
* ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు
* పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత
* కాలుష్య రహిత సమాజాన్ని నిర్మిద్దాం
* మొక్కలతో వాతావరణ సమతుల్యత
* కందుకూరులో ప్రపంచ పర్యావరణ దినోత్సవం
* మున్సిపల్ కార్యాలయం నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు సైకిల్ ర్యాలీ

కందుకూరు, జూన్ 5 (జాతీయ వార్త): పర్యావరణ పరిరక్షణకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సమరశంఖం పూరించారు. కాలుష్యం లేని సమాజ నిర్మాణమే లక్ష్యమన్నారు. కాలుష్య రహిత సమాజాన్ని నిర్మిద్దామని పిలుపునిచ్చారు. మొక్కలతోనే వాతావరణ సమతుల్యత సాధ్యమని, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతని, కాలుష్య రహిత సమాజ స్థాపనకు అందరూ నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం కందుకూరు పట్టణంలో పురపాలక శాఖ ఆధ్వర్యంలో భారీ సైకిల్ యాత్ర నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు సాగిన సైకిల్ ర్యాలీలో ఆయన పాల్గొని అందరిలోనూ ఉత్సాహం నింపారు. ప్లాస్టిక్ రహిత కందుకూరుగా మారుద్దాం ప్లాస్టిక్ మహమ్మారిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రోజువారీ జీవితంలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించుకోవాలనిఎమ్మెల్యే నాగేశ్వరరావు కోరారు. 'తగ్గించడం, తిరిగి వాడటం, పునర్వినియోగం' అనే సూత్రాన్ని పాటించి, 'ప్లాస్టిక్ రహిత కందుకూరు నిర్మాణానికి అందరూ ప్రతిజ్ఞ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ దామెర హేమ వంశి, మున్సిపల్ కమిషనర్ కే అనూష, పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, రూరల్ అధ్యక్షుడు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ రూబీ, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు ముచ్చు శ్రీను, తెలుగు రైతు అధ్యక్షుడు అల్లం వెంకటేశ్వర్లు, అన్న క్యాంటీన్ చైర్మన్ కొండలరావు, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు కల్లూరి శైలజ, నియోజవర్గ ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షురాలు పువ్వాడ మౌనిక, అశ్విని సుధారాణి, పార్టీ నాయకులు రెబ్బవరపు మాల్యాద్రి, చుండూరి శ్రీను, వడ్డెళ్ళ రవిచంద్ర, గొంది నరసింగరావు, మెండా లెనిన్, కోటపూరి శ్రీను, భవనాసి వెంకటేశ్వర్లు, ముప్పవరపు వేణు, వార్డు అధ్యక్షులు, అనుబంధ సంఘాల సభ్యులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.










## సిపిఐ నేత పాలస్ వర్ధంతి సభను జయప్రదం చేయండి

**కందుకూరు, జూన్ 5 (జాతీయ వార్త):** ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఎర్ర జెండా ముద్దుబిడ్డ, శ్రామిక కూలి, దళిత బహుజన గిరిజన బలహీన వర్గాల సాధన కోసం వారి పక్షాన నిలబడి తుది శ్వాస వరకు నమ్ముకున్న కమ్యూనిజం సిద్ధాంతంలో ఎర్రజెండాను ముద్దాడి అమరుడైన కమ్యూనిస్టు యోధుడు సుదర్శి పాలస్ 11వ వర్ధంతి కార్యక్రమం శనివారం ఉదయం 10 గంటలకు కందుకూరు సిపిఐ కార్యాలయంలో జరుగుతుందని సిపిఐ కార్యదర్శి బి సురేష్ బాబు, సహాయ కార్యదర్శి పి బాలకోటయ్య సీనియర్ నాయకులు ఉప్పుటూరి మాధవరావులు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కందుకూరు ప్రాంతంతో పాటు ఉమ్మడి ప్రకాశం జిల్లాలో జరిగిన ఏ ఉద్యమంలోనైనా పాలస్ తనదైన ముద్రవేశారని అన్నారు. ఆరు దశాబ్దాల క్రిందటే ఉన్నత విద్య అభ్యసించి ప్రజల కోసం ఉన్నత ఉద్యోగాలను వదిలి ఉద్యమ బాట పట్టిన పోరాట యోధుడు పాలస్ అని అన్నారు. బలహీన వర్గాల సమస్యల పరిష్కారం పెత్తందారుల ఆగడాలను అరికట్టాలన్న లక్ష్యంతో భావజాలంతో తుదిశ్వాస వరకు పోరాడిన వ్యక్తి పాలస్ అని వారు అన్నారు. మడమతిప్పని కమ్యూనిస్టు ఉద్యమాలతో మడమ తిప్పకుండా ఆనాటికి ఈనాటికీ ఎంతోమందికి స్ఫూర్తినిచ్చిన నిజమైన కమ్యూనిస్టు పోరాట యోధుడు పాలస్ అని అన్నారు. అలాంటి కమ్యూనిస్టు యోధుని వర్ధంతి సభకు కార్మికులు శ్రామికులు, మేధావులు దళిత బహుజన గిరిజన బలహీన వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## 9న వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన



**కందుకూరు, జూన్ 5 (జాతీయ వార్త):** పెరిగిన ధరలను తగ్గించాలని కోరుతూ వామపక్షాల ఆధ్వర్యంలో ఈనెల 9వ తేదీన నిరసన కార్యక్రమం చేపడుతున్నామని వామపక్ష నాయకులు తెలిపారు. కందుకూరు సిపిఎం కార్యాలయంలో సిపిఐ, సిపిఎం నాయకులు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు, సిపిఎం పట్టణ కార్యదర్శి ఎస్ఐ గౌస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గత ఎన్నికలకు ముందు అమెరికా ఇరాన్ యుద్ధాల సమయంలో ఎటువంటి ధరలు పెంచబోమని ఎలక్షన్ అయిపోయిన వెంటనే గ్యాస్ ధరలు, పెట్రోల్ డీజిల్ ధరలు పెంచి పేద ప్రజలపై అధిక మోపిందని, గత గత నెలలో నాలుగు సార్లు పెట్రోల్ డీజిల్ ధరలు పెంచడం నిత్యవసర వస్తువుల పై ప్రభావం పడే పరిస్థితి ఉందని వారు అన్నారు. నాన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని నిరసిస్తూ ఈనెల 9వ తేదీన వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపడుతున్నామని వారు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ సహాయక కార్యదర్శి పి బాలకోటయ్య, సిపిఐ నాయకులు ఉప్పుటూరు మాధవరావు, సిపిఎం నాయకులు మాలకొండ రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటండి

**సింగరాయకొండ, జూన్ 5 (జాతీయ వార్త):** సింగరాయకొండ పంచాయితీలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించారు. గ్రామపంచాయతీ ఆవరణలో మొక్కలను స్పెషల్ ఆఫీసర్ రాజేష్, డిప్యూటీ ఎంపీడీఓ పి శారదా మాజీ సర్పంచ్ షేక్ సంధాని భాష , షేక్ యస్ దాని కాసుల శ్రీనివాసరావు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు.





# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### * సివిల్ జడ్జి డాక్టర్ వి. లీలా శ్యాంసుందరి
### * బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**సింగరాయకొండ, జూన్5 (జాతీయ వార్త):** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరాయకొండ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక కోర్టు ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సివిల్ జడ్జి డాక్టర్ వి. లీలా శ్యాంసుందరి మొక్కలను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పులు, ప్రకృతి వైపరీత్యాల నేపథ్యంలో పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడం అత్యంత అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు సన్నెబోయిన శ్రీనివాసులు, కార్యదర్శి బక్కమంతల



వెంకటేశ్వర్లు, సీనియర్ న్యాయవాదులు కొల్లూరి వెంకట నరసింహారావు, రాఘవేంద్ర, సంజీవరెడ్డి, శ్రీనివాసులు, పంతగాని వెంకటేశ్వర్లు, వంశీ, రియాజ్, మహిళా న్యాయవాదులు, కోర్టు సిబ్బంది మరియు బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామి హుండీ ఆదాయం రూ.1,10,04.708

**వలేటివారిపాలెం, జూన్ 5 (జాతీయ వార్త):** వలేటి వారిపాలెం మండలం అయ్యవారిపల్లి పంచాయతీలో వెలసి యున్న మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి వారి 67 రోజుల హుండీ ఆదాయం రూ.1,10,04,708 వచ్చిందని ఆలయ ఈవో ఎస్ చంద్రశేఖర్ తెలిపారు. శుక్రవారం ఆలయంలోని హుండీలను లెక్కించడం జరిగిందన్నారు. పర్యవేక్షణ అధికారిగా పి సైదమ్మ భాయ్ వ్యవహరించారన్నారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయఅర్చకులు సిబ్బంది. యూనియన్ బ్యాంక్ కందుకూరు, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు వలేటి వారిపాలెం మేనేజర్, సిబ్బంది శ్రీ భ్రమరాంబిక సేవాసమితి చీరాల, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# మందుబాబులకు గుడ్ న్యూస్

### * ప్రభుత్వం ఊహించని నిర్ణయం.. * ఇకపై ఆ సైజుల్లో కూడా..

**కందుకూరు, జూన్ 5 (జాతీయ వార్త):** రాష్ట్రంలో మరికొన్ని సైజుల్లో కూడా మద్యం బాటిళ్లు అందుబాటులోకి రానున్నాయి. ప్రస్తుతం ఉన్న పరిమాణాలకు అదనంగా మరికొన్ని సైజుల్లో కూడా రానున్నాయి. ఈ మేరకు ఎక్సైజ్ శాఖ అనుమతి జారీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం 90,180,375,750,1000 ఎంఎల్ పరిమాణాల్లో లిక్కర్ బాటిళ్లు సరఫరా చేస్తున్నారు. కానీ త్వరలో 150, 200 ఎంఎల్ సైజుల్లో కూడా బాటిల్స్ రానున్నాయి. దీంతో మందుబాబులకు మరిన్ని సైజుల్లో మద్యం బాటిళ్లు అందుబాటులోకి రానున్నాయి. కొత్తగా 150, 200 ఎంఎల్ సైజుల్లో కూడా లిక్కర్ బాటిళ్లను తీసుకొస్తామని మద్యం తయారీదారులు ప్రభుత్వాన్ని కోరారు. దీంతో ప్రభుత్వం కూడా అందుకు అంగీకరించింది. దీంతో త్వరలో ఏపీలో 150 ఎంఎల్, 200 ఎంఎల్ మద్యం బాటిళ్లు కూడా అందుబాటులోకి రానున్నాయి. ప్రస్తుతం ఉన్న సైజుల్లోనే కాకుండా అదనంగా మరికొన్ని పరిమాణాల్లో ఉన్న వాటిని కూడా మందుబాబులు కొనుగోలు చేయవచ్చు. ఇందుకు సంబంధించి గతంలో ఉన్న నిబంధనల్లో ఎక్సైజ్ శాఖ మార్పులు చేసింది. ఈ మేరకు మద్యం కేసుల్లో ఏ సైజు కలిగిన సీసాలు ఎన్ని ఉండాలనే నిబంధనలను కూడా రూపొందించింది. ఒక కేసులో 200 ఎంఎల్ సైజు బాటిళ్లు 45 ఉండగా.. 150 ఎంఎల్ బాటిళ్లు 60 ఉండాలని ఎక్సైజ్ శాఖ తన ఉత్తర్వుల్లో పేర్కొంది. ప్రస్తుతం ఒక కేసులో 180 ఎంఎల్ బాటిళ్లు 48 ఉంటుండగా.. 375 ఎంఎల్ సీసాలు 602 ఉంటున్నాయి. ఇక 180 ఎంఎల్ బాటిళ్లు 48 ఉండగా.. ఇక 375 ఎంఎల్ హాఫ్ బాటిళ్లు 24 ఉంటున్నాయి. ఇక 750 ఎంఎల్ ఫుల్ బాటిళ్లు ఒక కేసులో 12 ఉంటున్నాయి. అయితే కొత్తగా వచ్చే 150 ఎంఎల్, 200 ఎంఎల్ బాటిళ్ల ధరలు ప్రస్తుతం ఉన్న ధరల ప్రతిపాదికన ఉంటాయని ఎక్సై?స్జ్ శాఖ స్పష్టం చేసింది. ఆయా బ్రాండ్‌లకు ప్రస్తుతం ఉన్న ధరల ప్రకారమే ఉంటాయి. అయితే మద్యం ధరలు మాత్రం ఎప్పటిలాగే కొనసాగుతాయి. వాటిల్లో ఎలాంటి మార్పులు లేవని ఎక్సైజ్ శాఖ స్పష్టం చేసింది.

## బిర్యాని తిని కూల్ డ్రింగ్ తాగడం..

### * కడుపు సంబంధిత వ్యాధులకు కారణం * లివర్, కిడ్నీలు పాడైపోయే అవకాశం * మానసిక పరిస్థితిపై ప్రభావం చూపుతుందంటున్న వైద్యనిపుణులు

# ఆరోగ్యానికి హానికరం



**కందుకూరు, జూన్ 5 (జాతీయ వార్త):** చాలా మంది వేడి వేడిగా, ఘాటుగా ఉండే బిర్యానీ తింటూ, కూల్ డ్రింక్ తాగడానికి ఎక్కువగా ఇష్టపడతారు. పెద్ద వారే కాకుండా ఈ మధ్య కాలంలో చిన్న పిల్లలు కూడా దీనికి అలవాటు పడిపోయారు. మరి మీరు ఎప్పుడైనా ఆలోచించారా? అసలు బిర్యానీ తిన్న వెంటనే కూల్ డ్రింక్ తాగడం మంచిదేనా? అని కాగా, ఇప్పుడు మనం దాని గురించే తెలుసుకుందాం.

బిర్యానీ తిన్న వెంటనే కూల్ డ్రింక్ తాగడం అస్సలే మంచిది కాదంట. ఇది ఆరోగ్యంపై చాలా ప్రభావం చూపుతుంది అని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. ముఖ్యంగా కడుపు సంబంధ సమస్యలకు కారణం అవుతుందంట. ఇది కడుపులో ఆమ్లతత్వం పెంచి, గ్యాస్, ఎసిడిటి, కడుపు ఉబ్బరం వంటి సమస్యలకు కారణం అవుతుందంట. ఇది లివర్ హెల్త్ పై కూడా చాలా ప్రభావం చూపుతుంది అని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. బిర్యానీ తిన్న వెంటనే కూల్ డ్రింక్ తాగడం వలన ఇది అనేక సమస్యలకు కారణం అవుతుంది. బిర్యానీలో ప్రోటీన్, కొవ్వులు ఎక్కువగా ఉంటాయి. అయితే దీనితో పాటే కూల్ డ్రింక్ కూడా తీసుకోవడం వలన శరీరంలో టాక్సిన్‌లు ఎక్కువ మోతాదులో విడుదలై, లివర్, కిడ్నీ పనితీరుపై ఎఫెక్ట్ పడుతుందంట. లివర్, కిడ్నీ సమస్యలు వచ్చే ఛాన్స్ ఎక్కువగా ఉన్నదంట. ఇది లివర్ హెల్త్ పై కూడా చాలా ప్రభావం చూపుతుంది అని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. బిర్యానీ తిన్న వెంటనే కూల్ డ్రింక్ తాగడం వలన ఇది అనేక సమస్యలకు కారణం అవుతుంది. బిర్యానీలో ప్రోటీన్, కొవ్వులు ఎక్కువగా ఉంటాయి. అయితే దీనితో పాటే కూల్ డ్రింక్ కూడా తీసుకోవడం వలన శరీరంలో టాక్సిన్‌లు ఎక్కువ మోతాదులో విడుదలై, లివర్, కిడ్నీ పనితీరుపై ఎఫెక్ట్ పడుతుందంట. లివర్ , కిడ్నీ సమస్యలు వచ్చే ఛాన్స్ ఎక్కువగా ఉన్నదంట. ఇది శరీరంలో ఇన్సులిన్ స్థాయిని ప్రభావితం చేస్తుందంట. దీని వలన కొన్ని సార్లు మైకం కమ్మడం వంటి ఇబ్బందులు ఎదురు అవుతాయి. అంతే కాకుండా, కూల్ డ్రింక్‌లో ఉండే చక్కెర శాతం, బిర్యానీలో ఉన్న మసాలా, కొవ్వులు, కాఫీన్, కార్బనేటెడ్ ఎసిడ్స్ వంటివి విడుదల చేసి, మానసిక పరిస్థితిపై ప్రభావం చూపుతాయంట. ముఖ్యంగా చిన్న పిల్లలకు ఇది అస్సలే మంచిది కాదు అని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546